# ఇంతకీ ఈ బస్సు నడిపేదెవరు?



బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

నా కర్మకాలి ఒకసారి నేను సుమారు ఏభైమైళ్ళ మఫిసిల్ బస్సులో ప్రయాణం చేయవలసివచ్చింది.

నేనొక గ్రామం వెళ్ళి అక్కడెక్కేనా బస్సు. అక్కడి మా చుట్టం పెద్దమనిషి నన్ను బస్సు కండక్టరుకి ఫలానావారని బ్రహ్మాండంగా పరిచయం చేసి బస్సెక్కించాడు. నా అంతవాడు తన బస్సెక్కినందుకు కండక్టరు ఎంతో సంతోషించి అతి కష్టంమీద ఒక సీటు ఖాళీ చేయించి నన్ను కూర్చోబెట్టేడు. నేనెప్పుడూ గాలిలో ఎగిరే మనిషినేతప్ప నేలమీద నడిచే బళ్ళు ఎక్కే బాపతు కాదని అభిప్రాయపడుంటాడు. నా బట్టలు, కళ్ళజోడు, బ్రీఫ్‌కేసు వగైరా అట్టహాసం చూసి బస్సులోని గ్రామీణ ప్రయాణీకులు కూడా అలాగే అభిప్రాయపడుంటారు. నేను కూడా కొంచెం గంభీరంగా మొహంపెట్టి వాళ్ళ అభిప్రాయం చెదిరిపోకుండా జాగ్రత్తపడ్డాను. నిజానికి వాళ్ళంతా దగాపడ్డారని నాకు సంతోషమేసింది. నేనంత గొప్పవాడినైతే ఏ కారులోనో వెళ్ళే వాడిననే ఆలోచన వాళ్ళకి తట్టలేదు.

నా ప్రక్కనే కూర్చున్న రైతు నన్ను చూసి ఎంతో గౌరవంగా "తమరు మునసబుగారి సుట్టాలా?" అన్నాడు చుట్టవాసన నా మీదికి వదుల్తూ. బస్సులోని మనుషులందరూ చుట్టవాసన వేస్తారనే నాఅనుమానం. ఆ వాసన నాకు మహా యిబ్బందిగా వుంది.

"అవును" అన్నాను ముక్తసరిగా. నాలాంటి గొప్పవాడు వాడితో మాట్లాడడం నా డిగ్నిటీకి తక్కువని వాడు గ్రహించనందుకు నాకు కొంచెం కోపం వచ్చింది.

బస్సులో మనుషుల్ని ఎక్కించడంకాదు కుక్కేశారు. చాలా రద్దీగావుంది. పల్లెల్లోంచి

ఇంతమంది మగాళ్ళూ ఆడాళ్ళూ, పిల్లలూ, మూటలూ, సంచులూ సామాన్లూ పట్టుకుని ఎందుకిలా బస్సెక్కి-పోతున్నారో, ఉన్న చోటుండడం మానీ సి, వీళ్ళు ప్రయాణా లెందుకు చెయ్యాలో నా కర్థం కాలేదు.

బస్సు రద్దీగా వుండడంవల్ల గోలగోలగా వుంది. తమ కాళ్ళు ముద్దేరనో, సామాన్లు తొక్కే-రనో, ఏవో యిలాంటి చిన్నచిన్న కారణాలకి గట్టిగా అరుస్తూ కొందరు తగువులు పడుతున్నారు. బస్సు కండక్టరు వాళ్ళకి టిక్కె-ట్లు చించి యివ్వడమనే ఘనకార్యం చేస్తున్నాడు. నిజంగా అది ఘనకార్యమే. ఎందుకంటే ఏ ఒక్క-డూ ఏదో ఒక పేచీ లేకుండా డబ్బు లివ్వడు. ఒకడు "రూపా యేంటయ్యా, డబ్భై పైసలేగదా" అంటాడు. ఇంకోడు చిల్లర లేదని పది రూపాయల నోటు తీస్తాడు. ఇంకోడు నువ్విచ్చిన అర్ధ రూపాయి చెల్లదంటాడు. "ఏమయ్యో అన్నీ కొత్త రూపాయి నోట్లిచ్చావు, సర్కా-రునోట్లేనా లేకపోతే కోయంబత్తూరువా అంటూ ఇంకోడు చమత్క-రిస్తాడు. వీళ్ళం దరినీ కసురుతూ, సణుగుతూ, సమాధానా లిస్తూ డబ్బులు వసూలు చేయడం ఘన కార్యం కాదా? బస్సు కండక్టరంత కష్ట మైన పని ఈ లోకంలో వుండదని నాకా సమయంలో అనిపించింది.

అంతలో ఒక పల్లెపడుచు "అమ్మో. అమ్మో" అంటూ గట్టిగా అరిచింది. ఏం ప్రమాదం జరిగిందోనని జనమంతా ఆవిడ వేపు చూశారు. నేనూ చూశాను. చూడగానే నాకు ఆశ్చర్యమేసింది. ఆ రూపం నా కిన్ని టికీ మరుపురాదు. ఏ చిత్రకారుడూ ఊహించని రూపమది. ఎందుకంటే చిత్రకారు లెప్పుడూ అందమైన రూపాలే ఊహిస్తారు గదా.

"అమ్మో" అని అరచిన ఆడది మంచి ఫైల్మాన్‌లా వుంది. నల్లగా నిగనిగ లాడుతూ వుంది. పసుపు రాసుకుని పెద్ద కుంకం బొట్టు పెట్టుకుంది. ఎర్రటి చీర కట్టింది పచ్చటి రవిక తొడిగింది. ఆవి డెలా వుందో ఒక్క-మాటలో చెప్పాలంటే, నాలిక బయటపెట్టకుండా, ఇరవై చేతులు లేకుండా, చేతుల్లో కత్తులూ కటార్లూ లేకుండా, మెళ్ళో పుర్రెలూ పూసలూ వగైరా లేకుండా వుంటే కాళికాదేవి ఎలా వుంటుందో అలా వుందావిడ.

ఏం అపద వచ్చిందోనని జనమంతా ఆ కాళికాదేవివేపు చూస్తున్నారు. కానీ ఆవిడ్ని చూస్తే ఆవిడకే ఆపదా రాదనీ ఆవిడవల్ల

జండు




చ్యవనప్రాశ
అవలేహ్యము
శరీర పటుత్వాభివృద్ధికి
బుద్ధివికాసమునకు
ఆరోగ్యసంరక్షణకు
రోగనివారణకు
అన్నివయసులవారికి
పుష్టినొసగు
బలవర్ధకజౌషనము...

సోల్‌స్టాకిస్టులు: దామోదర్ & కో.,
10/94 మెయిన్‌రోడ్, విజయవాడ.1.
ఫోన్ : 76672

యాకృత్ ప్రవర్తిని సక్రమపరచి, ఆకలిని కలిగించి, పులిత్రేపులు, మలబద్ధము, ...బ్బరించే అజీర్ణ బాధలనుండి శక్తివంతమైన శీఘ్ర నివారణకై
అభయాసన్

బెల్డే సమర్పించు
అద్భుతమైన కానుక

ప్రత్యేక ధర!



Rallifan
రాలీ ఫాను
ఎలిగెంట్
రూ. 330/- పన్నులతోసహా

త్వరపడండి
ఈ బహుమతి
సరకు నిలువయుండు
వరకు మాత్రమే

విక్రయదార్లు,
బెల్డే ఎంటర్‌ప్రైసెస్
141, రాష్ట్రపతి రోడ్
సెకందరాబాద్-500003

మీ దగ్గరగల
రాలీ ఫేను డీలరుతో
సంప్రదించండి.

ADWAVE/BE/177 TEL

దీ పా వ ళి

శు భా కాం క్ష ల తో

TRADE KGS వక్కపొడి MARK

ఎక్కువ ప్రజలకు ప్రీతికరమైనది

కె. జి. యస్.

అన్నివేళల ఆనందమును, ఆహ్లాదమును, కలిగించు సుగంధ పరిమళ సమ్మేళనముతో కూడిన 'కె.జి.యస్.' వక్కపొడినే వాడి ఆనందించండి.

K. G. S.
INDUSTRIES
Sambasivapet, 4 th line,
GUNTUR-3.
Phone No. 21176

గ్రామ్సు : సూపర్‌బజార్
ఫోను : 21526

కల్పవల్లి కోపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్
(సూపర్ బజార్)
గుంటూరు

Progress at a glance
(Rupees in lakhs.)
(రూపాయలు లక్షలలో)

| | 69–70 | 73–74 |
|---|---|---|
| సభ్యత్వము | 391 | 1959 |
| వాటా ధనము | 2.79 | 3.34 |
| కొనుగోలు | 14.25 | 72.52 |
| అమ్మకము | 10.02 | 81.42 |
| లాభ నష్టములు | 0.05 – | + 0.25 |
| సిబ్బంది | 52 | 84 |

సోపులు, డాల్డా, పిల్లల ఆహరము, సైకిలు టైరులు మరియు ట్యూబులు, కంట్రోల్డ్ క్లాత్‌లాంటి నిత్యావసర వస్తువులకు, జప్తు చేయబడిన వస్తువులకు సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

విస్తృత పథకము :

2.5 లక్షల వ్యయము కాగల బిల్డింగ్ ప్రోగ్రాం, మరియు ప్రక్కనే వున్న లాండ్ మరియు పార్కు అభివృద్ధి చేయుట.

లిక్కర్ సెంటరు త్వరలో తెరువబడును. మరియు రాత్రిం బవళ్ళు పని చేయు మెడికల్ కౌంటర్ కూడా త్వరలో తెరువబడును.

ఇతరులకే ఏ ఆపదైనా రావచ్చుననీ నా కనిపించింది.

"ఏటయింది, ఏటయింది" అంటూ గాబరాగా తమ సీట్లలోంచి లేచి నిల్చున్నారు.

"ఓలమ్మో, సంపేసినాదే" అంటూ మళ్ళీ అరిచింది కాళికాదేవి.

ఎంత మాట్లాడకుండా గంభీరంగా కూర్చుందామనుకున్నా అప్రయత్నంగా ఆ సమయంలో "ఆవిడ కేమయింది" అని ప్రక్కనున్న రైతు నడిగాను. అతను నా మాట వినిపించుకోకుండా ఆవిడవేపు చూస్తున్నాడు.

కాళికాదేవి షాక్‌నుంచి తేరుకున్నట్లుంది పూనకం వచ్చినట్లుంది. వీరావేశమెత్తి విజృంభించింది. తన ప్రక్కనున్న ఓ ఇరవై ఏళ్ళ కుర్రవాడి చొక్కా కాలరు పట్టుకుంది. "కళ్లు కనపడవేట్రా నా కొడకా, నోరులేని పక్సిని కాలేసి తొక్కేస్తావేంరా, నీ పీక మీదకా లేసి తొక్కితే నీకెలా గుంటాదిరా. నాలుగు రూపాయలిచ్చి కొని తెచ్చినాను, అది సస్తే ఎవడిచ్చుకుంటాడ్రా నీ బాబు. బస్సులో ఇంత మందున్నారు. అందరూ నీలాగే యిరగబడుతున్నారా? సిగ్గునేదురా, పందిలా తెగ తిని బలిసినావుగదా. నీ బలుపంతా కోడిని సంపడానికేట్రా" అంటూ కుర్రవాడ్ని నిలదీసి అడిగింది.

నలుగురూ కలిసి కాళికాదేవి సీటుకింద నుంచి ఒక కోడిపెట్టని బయటికి తీశారు. ఆ కుర్రవాడు చేసిన నేరం ఆ కోడికాళ్ళు తొక్కేడు. కోడి కేర్ కేర్‌మని అరిచింది. ఒక కాలు విరిగిందేమో, యింకా అరుస్తూనే వుంది.

కోడి కాలు పరీక్షించి "కాలు కసింత మణిగిందంతే. బయంలేదమ్మా, ఒల్లకో తల్లీ. ఈ కసింతకే ఎందుకలా రెచ్చిపోతావ్" అన్నారెవరో కసురుతూ.

"ఓహో, ఏటయ్యో పెద్దయ్యా ఇయాల కసింతయింది. రేపు మరింతవుతాది. ఏం. సన్నంటన్నావుగానీ ఆడికి బుద్ది సెప్పకూడదా? పైడితల్లమ్మకోసం తెచ్చినా నీ కోడిని. దాన్ని మడితే యింకేటేనా వుందా? కల్లుపోవా? మజాకాలనుకున్నావా? మరి నాను రెచ్చిపోనానంటే రెచ్చిపోనా? నాకు కోపమొచ్చిందంటే సూకాలమ్మలా రెచ్చిపోతాను. పోలేరమ్మలా యిరగబడతాను. ఏటనుకున్నావో ఏటో."

"ఆ కోడి పైడితల్లమ్మదని ఆడికేటెరికా? ఏదో రద్దీలో సూసుకోకుండా

దీపావళి శుభాకాంక్షలతో

శ్రీ జయలక్ష్మి టుబాకో
కం. ప్రైవేట్ లిమిటెడ్
గ్రోయర్స్, రీడ్రైయర్స్
& ఎక్స్‌పోర్టర్స్

రిజిష్టర్డు ఆఫీసు : టుబాకో కాలనీ
గుంటూరు-1 (S. India)

ఫోనులు : గుంటూరు 824
తాడికొండ 26
రెసి 21, 22

గ్రామ్స్ : Gogineni

With the Best Compliments from :

**G. V. S. Auto Service**
Prop : G. V. Subba Rao, L. A. E
G. N. T. Road :: ELURU.
*Telephone* : 332
*Residence* : 332 A

★

(Authorised Service Jobbers for Willy's Jeeps for West Godavari Dt.)
&
Specialists in all Kinds of Auto repairs with Service Station

**G. V. S. Auto Service**
M. Partner :
G. V. Subba Rao, L.A.E., ELURU

Stockists of Genuine spares for Petrol & Diesel for Vehicles & "Standard" Batteries.
G. V. S. Petrol & Diesel Station
(I. O. C. Dealers)
G. N. T. Road :: ELURU.

పొదుపు నేటి కర్తవ్యం
నాణ్యత నేటి ఆవశ్యకత
విశిష్టత ప్రస్తుత ప్రత్యేకత

ఇవన్నీ

పౌర నిర్మాణాలలో
నిపుణులైన
కాంటినెంటల్ కన్‌స్ట్రక్షన్
ప్రయివేట్ లిమిటెడ్
న్యూఢిల్లీ - 24

వారికి

మీ నిర్మాణ బాధ్యతలను
అప్పగించినపుడు
మీరు సాధించ గలుగుతారు

* జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు
* థర్మల్ విద్యుత్ కేంద్రాలు
* ఆనకట్టలు – మట్టి కొండ రాతి కట్టడం, రాతి కట్టడం, కాంక్రీటు నిర్మాణాలు.
* విమానాశ్రయాల రన్ వేలు.
* సొరంగాలు
* కట్టుదిట్టమైన పునాది ఏర్పాట్లు.
* క్వారీయింగ్, గనుల త్రవ్వకం.
* స్ట్రక్చరల్ ఫ్యాబ్రికేషన్
* మెరీన్ వర్క్స్-డ్రైడాక్స్, బ్రేక్ వాటర్స్, వార్ఫులు, జెట్టీలు,
* ఇంకా, నైపుణ్యం అవసరమైన నిర్మాణ కార్యకలాపాలకు.

‘కాంటినెంటల్’

పౌర నిర్మాణంలో ప్రామాణికతకు, చురుకుదనానికి
ఆదర్శ చిహ్నం

గ్రామ్స్ : "Earthmover"
ఫోన్స్ : 625525 - 626463
626468 - 622094
626803 - 622190
టెలెక్స్ : 031-2878.

తొక్కేడు కుర్రోడు, ఫరవాలేదులే" అంటూ ఒకడు ఆవిడ్ని సముదాయించాడు.

అప్పుడా కాళికాదేవి కోడిని తన చేతుల్లోకి తీసుకుని, చంటిబిడ్డని గుండెల కత్తుకున్నట్టు పట్టుకుని చిన్న శోకాలాపన ప్రారంభించింది.

"ఓలమ్మో, గుంట సచ్చినోడు నీ కాలు తొక్కేసినాడే తల్లి, నీ కాలేటయిపోనాదే ఓలమ్మో, ఏడవకే తల్లీ నువ్వా పైడితల్లమ్మ కాడికెల్లి పోదువుగానిలేవే" అంటూ దీర్ఘాలు తీస్తూ కళ్ళంట నీళ్ళు కార్చింది. తరవాత కోడిపెట్టను చంటిబిడ్డను లాలించినట్లు లాలించింది. "ఒల్లకో అమ్మో, ఏడవక, ఇంటికెల్లి నాక ఆడ్రదం రాస్తాను-నొప్పి పోతాదిలే. బస్సులో ఎక్కే నోల్లుకల్లునెత్తిమీదెట్టుకుని మరి కిందామీదా కానరమ్మో. పొగరుపోతు ముండా కొడుకులు, ఏటిసేస్తాం" అంటూ దానిని బుజ్జగిస్తూ, బస్సులో వారందరినీ కట్టకట్టి తిట్టింది. చీర కొంగుతో కళ్ళనీళ్ళు తుడుచుకుంది.

బస్సులోని వారందరినీ తిట్టిందంటే నన్ను కూడా తిట్టినట్లేకదా. దాని పొగరు చూసి నా కొళ్ళు మండిపోయింది. కాని ఆశ్చర్యమేమిటంటే బస్సులోని వారెవరూ ఆవిడమీద కోపగించుకోలేదు. సరిగదా, అంతా సానుభూతి చూపిస్తున్నారు. అందుకే నాకప్పుడు బస్సులోని వాళ్ళందరిమీదా కోపమొచ్చింది.

కోపం రాదామరి! ఎవరూ ఈ కాళికాదేవి పీకమీద కాలేసి తొక్కలేదు. ప్రక్కనే ముక్కు చీమిడితో అలరారుతున్న ఆవిడ నాలుగేళ్ళ ముద్దుబిడ్డ నెవరూ పీక నొక్కలేదు. విష్ణుమూర్తి చేతిలోని చక్రంలా ఆ ముద్దుబిడ్డ చేతిలో వున్న చక్కిలాన్ని ఎవరూ లాక్కోలేదు. కాళికాదేవి మెళ్ళోని నల్లపూసల దండ నెవరూ లాగేలేదు. ఆవిడ చెవుల నాగుజోడు నెవరూ తెంపలేదు. కాళ్ళు కట్టి బస్సులో సీటు క్రింద పెట్టిన ఆవిడ కోడిపెట్ట కాలెవరో తొక్కేరట. అదీ జరిగిన ఘోరం ఇంతకీ బస్సు వాళ్ళకి బుద్ధిలేదు. బస్సులోకి ఈ మనుషుల్ని ఎక్కనివ్వడమేచాలు పైగా కోళ్ళనీ, గొర్రెల్నీ కూడా ఎక్కనిస్తే ఎలాగ?

"కూకో అమ్మో, బస్సు కుదిపేస్తాది" అన్నాది ప్రక్కనున్న ముసలమ్మ. కాళికాదేవి బియ్యపు బస్తాలా తన సీటుమీద కూర్చుంది.

"ఎందా కెల్తున్నావమ్మో?" అని సానుభూతితో ప్రశ్నించిం దా ముసలమ్మ. బస్సులోని జనమంతా ఆవిడవేపే చూస్తున్నారు.

ఇప్పుడా బస్సులో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ నేనుకాదు. అందరికీ ఆ కాళికాదేవీ, కోడి పెట్టా ప్రధాన మూర్తులయాయి. అందుకే నాకు కాళికాదేవిమీద, కోడి పెట్టమీద కోపం వచ్చింది.

ఎందాకా వెళ్తున్నావని అడిగినందుకు ఆవిడ సర్దుకుని కూర్చుని జవాబియ్యడం ప్రారంభించింది.

"దావాడెల్తున్నాను. దావాడలో మా అయ్యకి జొరం. ఇప్పుడేటి రెండు మాసాలైంది. మాయదారి జొరం వొగ్గడమేనేదు. ఎన్ని మందులేసినోరో. ఎన్ని వొయిద్యాలు సేయించినారో నెక్కనేదు. రెండొందలు కరుసయిపోనాయి. కాని జొరం వొగ్గదు. అందుకని నానేటి సేసినానంటే పైడితల్లమ్మకి మొక్కేసుకున్నాను. తల్లీ పైడి తల్లమ్మా మా అయ్యకి జొరం వొదిలించి తల్లీ. నీ పండుక్కి కోడిపెట్టనిస్తాను. కొత్త కోకిస్తాను, ఉపారాలెడతాను, అని మొక్కుకున్నాను. మరి మొక్కుబడి తీర్చొద్దా. అందుకని సంతలో పదేను రూపాయిలెట్టి కొత్త కోక కొన్నాను. నాలుగు రూపాయలెట్టి కోడిపెట్ట కొన్నాను. దావాడెల్లి రేపు అమ్మోరికి ఉపారాలెట్టి మా బొట్టెణ్ని మా అయ్యకాడొగ్గిసి ఇజానారం పండుక్కెల్తాను. అమ్మోరి సంబరం సూద్దువుగాని రాయే అని మా వొదిన ఉత్తరమేసింది. ఎల్లాలిగదా మరి" అంటూ తన కార్యక్రమ వివరణ ముగించింది.

"అవునమ్మా ఆ పైడితల్లమ్మోరే కాపాడాల" అంటూ అమ్మవారికి దండం పెట్టుకుంది ముసలమ్మ.

ఇంతలో బస్సాగింది. కండక్టరు ఏమయిందా అని బస్సు దిగేడు. ఓ పాతికేళ్ళ వాడు సైకిలు దిగి, రోడ్డు సైడులో దాన్ని పెట్టి, కండక్టరుతో ఆయాసపడుతూ కబురు చెప్పేడు. డ్రైవరు కిటికీలోంచి తల బయట పెట్టి "ఏట్రా సాయిబూ ఏటా లిటిగేసను?" అన్నాడు.

"నాయుడుగారి కారు దారిలో సెడిపోయి నిలబడిపోనాదట. ఆయనర్జంటుగా విజానారం ఎల్లాలట. ఆలిస్యం కాకుండా బస్సువేగం తీసుకురమ్మని కబురెట్టార్రా" అని వివరంగా చెప్పేడు కండక్టరు.

"సరైతే ఎల్లిపోదాం" అన్నాడు డ్రైవరు.

"మరి ఆలిస్యం నేదు. దావాడలో పాసింజర్ని దించేసి స్పీడుగెల్లిపోడమే" అంటూ కండక్టరు బస్సెక్కేడు. బస్సు కదిలింది.


"ఎవరా నాయుడు?" అని నా ప్రక్కనున్న రైతు నడిగేను. తన కారు చెడిపోతే వేగంగా రమ్మని బస్సుకి కబురంపగల మహానుభావు డెవరో తెలుసుకోకుండా వుండలేకపోయాను.

"నాయుడంటే మన గెడసెల్ల నాయుడుగారు"

"చాలా గొప్పవాడా?"

"ఆ, ఆ, నూరెకరాల పొలం. ఇజానారంకాడ రెండు మిల్లులు, ఐదరాబాదులో


*With best compliments from :*



**Grams : NATARAJOTEL** **Phones : 75271 (9 Lines)**

**HOTEL NATARAJ**

(Prop : DURGA ENTERPRISES)

**Congress Office Road, VIJAYAWADA-2**

A Hotel with Air Conditioned Boarding & Lodging. A Luxury Tourist Hotel situated in the heart of the business area. Attached Roof Garden with a big beautiful conference hall. All Rooms with telephone & attached bath. Round the clock Reception & Lift Service. A Hotel with A-LA-Carte Services, S. I. & N. I. and western cuisine.




మెంబరు, గొప్పోరు కారా మరి?" అన్నాడు.

డ్రైవరు ఓ క్షణం వెనక్కి తిరిగి "సాయిబూ" అని కేకేశాడు. కండక్టరు డ్రైవరు సీటు దగ్గరి కెళ్ళేడు.

"నాయుడుగారి అంబాసిడరు కొంచెం ఒల్లు మోడలేగాని బండి మంచిదేన్రా. బేట్రీ వీకై పోయిందో మరి ప్లగ్గు వైరు తెగి పోయిందో ఏటో తెలీదు మరి. ఇంజను మంచిదే, దాన్నసేటి లాబం. డ్రైవరు నా కొడుక్కి బండి సంగతి తెలియాల. ఇంజ నెలాటిదో ఆడు కనిపెట్టాడా మరి బయం నేదు, నేదా అది మనిసిని గొప్ప లిటిగీసన్లో పెట్టేస్తాది. తస్సాకు సావాల"అని చెప్తూను పోతున్నాడు.

"ఇప్పుడా నాయుడుగోరి కారు రెండెడ్ల బండికి కట్టి యీడుసు కెల్లాల్సిందే" అన్నా డొకడు నవ్వుతూ.

ఇప్పుడు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ అక్కడ లేని నాయుడుగారేమో, లేదా ఆయన చెడిపోయిన కారేమో తెలీదు.

మళ్ళీ బస్సు ఆగింది. "దిగండే, దావాడ మనుషులు దిగండీ, ఏమమ్మా ఆ కోడి పెట్టను పట్టుకుని వేగం దిగు, పైపై పోతూంది" అంటూ కేకేశాడు కండక్టరు.

"ఇదిగో, దిగుతున్నా, ఏదీ నా మూట, అయ్యో నా మూట, ఆ, సరి, దారియ్యమ్మా దిగరా నాయనా" అంటూ కోడిపెట్టనూ, మూటనీ పట్టుకుని గబగబ బస్సు దిగి పోయింది కాశికాదేవి. బస్సు కదిలి పోయింది.

ఓ అరమైలు దూరం వెళ్ళేక బస్సులో వాళ్ళు "నిలబెట్టండీ, నిలబెట్టవయ్యా బస్సు" అంటూ కేకలేశారు.

"ఏం, ఏటాగోల. సీటికీ మాటికీ నిల బెట్టడాని కిదేమేనా పోతుల బండి అను కున్నారేటి?" అంటూ చిరాకు పడ్డాడు కండక్టరు.

"అది కాదయ్యా. ఆయమ్మ తొందరలో పిల్లాడినొగ్గేసి దిగిపోయింది. వీడెసకాలే దిగుతున్నాడనుకుసుంటాది. ఈడీమూల నిద్రోతున్నాడు."

"ఏం కోడిపెట్టనీ, మూటనీ జాగ్రత్తగా దింపుకుందే, పిల్లాడ్నెందు కొదిలీయాల. ఫరవానేదు. కొత్తవలస పోలీసుస్టేషన్లో అప్పజెప్పేద్దాం" అన్నాడు కండక్టరు.

"ఎక్కడ దావాడ ఎక్కడ కొత్తవల సయ్యా. పంపోడివే, ఈడ్ని అంతదూరం తీసికెళ్ళి పోలీసుటేసనులో ఒదిలేయాలా? ఈడక్కడ, ఈడి అమ్మా అయ్యా యింటి కాడ ఏడుస్తూ కూచోవాలా? ఏం నాయ నయ్యా, ఓ అరమైలు కూడా రానేదు. బస్సెనక్కి తిప్పవయ్యా, దావాడ స్టాపుకాడ


పిల్లాడ్నెపరికేనా అప్పజెప్పేసి పోదాం"అని ఓ ఆసామీ సలహా ఇచ్చాడు.

"ఈల్లేదయ్యా, నాయుడుగారు బస్సు కోసం వెయిటింగ్ సేస్తూంటారు. ఆయన ర్జంటుగా ఎల్లాలట." నాయుడు పేరు చెపితే ఈ జనం నోరు మూసుకుంటారని అనుకు నుంటాడు కండక్టరు:

నిజాని కంతేగదామరి, ఆ కోడిపెట్ట కాశికాదేవి కోసం, ఈ ముక్కు చీమిడి ముద్దుబిడ్డ కోసం బస్సు వెనక్కి తిప్పాలా? అవతల అసెంబ్లీ మెంబరుగారు బస్సొచ్చే వరకూ నిలబడుండాలా?

"ఏమయ్యా సాయిబూ బస్సు వెనక్కి తిప్పుతావా లేదా, సెబుతూంటే నీక్కాదా. ఆపవయ్యా డ్రైవరూ" అంటూ ఇద్దరు కుర్రాళ్లు తగువు పెట్టుకున్నారు. తగువు తన్నులాటకి దగ్గరవుతూందని గ్రహించిన డ్రైవరు బస్సు నిలబెట్టేడు.

డా॥ పి. వి. కె. రావ్, B. A.
(సెక్స్ స్పెషలిస్ట్)
వైద్య విద్వాన్ - వైద్యాచార్య



హస్తప్రయోగం, అంగము చిన్న దగుట, నరముల బలహీనత, నపుంసకత్వము, శుక్లనష్టము, శీఘ్రస్కలనము, సుఖవ్యాధులకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశీ యంత్రములతో ప్రత్యేక చికిత్స. పోస్టు ద్వారా కూడా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్
ట్రావెలర్స్ బంగళా రోడ్,
తెనాలి. ఫోన్ : 700
వేళలు: ప్రతిరోజు ఉ॥ 8-00గంటల నుండి రాత్రి 9-00 గంటల వరకు.

SUVARNA

"ఏంటయ్యా జబర్దస్తీ" అన్నాడు కండక్టరు.

"అవును, జబర్దస్తీయే, కాకపోతే అర మైలు కూడా రాలేదు మనం. పావుగంటలో ఎనక్కెల్లి వచ్చీవచ్చుగదా. ఒక మనిసికి ఆపదొచ్చింది గదా అని సెబుతున్నాం. ఆ మాటకొస్తే ఆ నాయుడుకే కాదు మాకూ ఆలిస్యమవుతాది. కాని ఏటి సేసాం? ఈ పిల్లోడ్ని పోలీసుటేసనులో వొగ్గేస్తామా? ఆల్లమ్మా బాబూ అలోపోలోమని ఎదుక్కుంటూ తిరుగుతారు? మంచోడివేనయ్యా. ఏమయ్యా డ్రైవరూ బస్సెనక్కి తిప్పు సూస్తావేటి?"అంటూకుర్రాళ్లు గొడవ చేశారు.

"ఏటయ్యా మీరనేది, మీరలా జబర్దస్తీ చేసినారంటే బస్సులోని పాసింజర్లనందరినీ దించేసి కాళీ బస్సు తీసికెల్తాను తెలుసా" అని బెదిరించాడు కండక్టరు.

"దించేస్తావా, ఏమయ్యోయ్, ఓహో ఎలా దించుతావో దించు చూదాం" అన్నారు కుర్రాళ్ళు.

"ఇదిగో సాయిబూ తగువులో పద్దావంటే మరింత ఆలిస్యమవుతాది. మీ మెంబరు నాయుడు అగ్గిమీద గుగ్గిలమైపోతాడు" అన్నాడొకడు.

డ్రైవరిదంతా చూసి మరి లాభంలేదనుకున్నాడు. "సరేనేరా సాయిబూ, ఎందుకొచ్చిన లిటిగేసను. పావుగంటలో ఎల్లొచ్చేదాం" అన్నాడు.

అసంబ్లీ మెంబరుగారికోసం ముందు కెళ్ళవలసిన బస్సు ఈ ముక్కు చీమిడి ముద్దు బిడ్డకోసం వెనక్కి తిరిగింది. అవును మరి. నేను తప్ప బస్సులో జనమంతా ఆ కోడిపెట్ట కాశికాదేవి పక్షాన వున్నారు. అక్కడ మెంబరుగారి గొప్ప పనిచేసింది కాదు. అయినా బస్సు కండక్టరూ డ్రైవరూ అలా లొంగిపోయినందుకు నాకు వాళ్ళ మీద కోపం వచ్చింది.

దావాడ గ్రామం పొలిమేరల్లో రోడ్డుమీద మర్రిచెట్టుక్రింద బస్సు ఆగింది. అక్కడ నాకు కనిపించిన దృశ్యమేమిటంటే-

కాశికాదేవి జుట్టు విరబోసుకుని నేలమీద కాళ్ళు చాచుకుని కూర్చుని శోకాలు పెడుతుంది. చుట్టూ జనం మూగివున్నారు.

"ఓలమ్మో పైడితల్లమ్మో నా పిల్లాడేటయి పోనాడమ్మో, ఆడ్నెవరు సూస్తారమ్మో, ఆడికాకలేస్తే అన్నమెవరెడతారమ్మో, ఆడికి దప్పికయితే నీళ్ళెవరిస్తారమ్మో, ఓలమ్మో, పైడితల్లమ్మో, నా పిల్లాడ్ని నా కప్పగించమ్మో" అంటూ దీర్ఘం తీస్తుంది. ప్రక్కనున్న ఆడవాళ్ళెవరో ఓదారుస్తున్నారు.

చెట్టుక్రింద బస్సాగేసరికి జనం చెదిరి బస్సు దగ్గరికి పరుగెత్తుకొచ్చారు.

కుర్రాళ్లు బస్సులోంచి ముక్కు చీమిడి ముద్దుబిడ్డను దించి జనాని కందించారు. కాశికాదేవి పరుగెత్తుకుంటూ వచ్చి పిల్లవాడ్ని ఎత్తుకుని ముద్దులాడుతూ "ఒచ్చేసేనావా నాయనా, బస్సులో తొంగుండిపోనావా? నాతో ఎందుకు దిగినావుకాదూ" అంటూ ఏవో ప్రశ్నలు వేస్తూంది. వాడు చేతిలోని చక్కిలాన్ని కొరుకుతూ ఏమీ జరగనట్టు నిశ్చింతగా వున్నాడు. "అమ్మా సక్కిలం" అంటూ తల్లికి చూపించాడు. వాళ్ళమ్మ విరగబడి నవ్వింది. పిల్లవాడిని ముద్దులాడింది. ఆమె పిల్లవాడు దొరికాడనే ఆనందంతో ఉక్కిరిబిక్కిరవుతూంది. బస్సును తిరిగి రప్పించి పిల్లవాడిని అప్పగించినవారికి కృతజ్ఞత కూడా చెప్పలేదు. అది వాళ్ళ డ్యూటీ అనుకుంది కాబోలు. ఎవరి డ్యూటీ వాళ్లు చేస్తే కృతజ్ఞత చెప్పక్కర్లేదనుకునుంటుంది.

జనం మాత్రం బస్సులోని కుర్రవాళ్ళని డ్రైవర్నీ, కండక్టర్నీ మెచ్చుకున్నారు. పిల్లవాడు తిరిగిరాకపోతే ఆ తల్లి దుఃఖంతో చచ్చిపోయేదన్నాడు. కృతజ్ఞతా సూచకంగా ఒకడు ఒక చెరుకుగడలకట్ట తెచ్చి బస్సులో పడేశాడు తినమని.

బస్సు బయలుదేరి తిరుగు ప్రయాణం సాగించింది. బస్సులోని వారందరి మొహాల్లోనూ ఏదో సంతృప్తి కనిపించింది. కుర్రాళ్ళు హుషారుగా చెరుకుగడలు లాగి నములుతూ నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటున్నారు. ఇద్దరు ముగ్గురు సినీమా పాట బృందగానంకూడా ప్రారంభించారు.

ఆ జనాన్ని చూస్తే నాకప్పుడో సందేహమొచ్చింది.

ఇంతకీ యీ బస్సు నడిపేదెవరు? కండక్టరా, డ్రైవరా? అసెంబ్లీ మెంబరా? కోడిపెట్ట కాశికాదేవా? ఈ చుట్టవాసన పల్లెటూరి జనమా? ఎవరు?

★

